క్లుప్తంగా

వైభవంగా క్షీరాభిషేకం


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత, శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం 108 కలశాతో క్షీరాభిషేకం నిర్వహించారు. జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామిడి వెంకట్‌రెడ్డి, భోగ చంద్రశేఖర్, రాజారమేష్, సత్తిరెడ్డి, లింగస్వామి, కోట చంద్రారెడ్డి, నర్సిరెడ్డి, అజిత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జన్‌రెడ్డి ఉన్నారు.

పంచాంగం ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామానికికు చెందిన మాచర్ల తుకారాం సిద్ధాంతి రచించిన శోభకృత్‌నామ సంవత్సర పంచాంగాన్ని సోమవారం తెలుగు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ మదనాచార్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడు రుద్ర పాండురంగ శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు ఆవిరేని కృష్ణ, కృష్ణ పంతులు, భాస్కర్, చండీశ్వేర్, బాలరాజు, దత్తాత్రేయ, నర్సింహ, బొమ్మ పాండు, మేకల నరేందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

రామన్నపేట : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ ఉప్పు ప్రకాష్ అన్నారు. సోమవారం లక్ష్మాపురం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు సుమారు రూ.10వేల విలువైన క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.దుర్గయ్య, ఎస్‌కే నజీబ్, కౌశల్య, పవిత్రవాణి పాల్గొన్నారు.

శాస్త్రవేత్తలుగా ఎదగాలి

చౌటుప్పల్ : విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలని విజ్ఞానదర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు టి.రమేష్ అన్నారు. పట్టణ కేంద్రంలోని చందన స్కూల్‌లో సోమవారం నిర్వహించిన సైన్స్ డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి, ఝాన్సీ, కె.శ్రీనివాస్, శోభ, స్వప్న, నర్మద, పద్మ, గీత, రేణుక, అర్చన, జగదీశ్వరి, సౌమ్య ఉన్నారు.

తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలు విస్మరిస్తే చర్యలు

చౌటుప్పల్ : తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలు విస్మరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ చైర్మన్ కంచర్ల వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. వలిగొండ మండలం నాగారం గ్రామానికి చెందిన జోగు శంకరయ్య ఇటీవల తన కుమారుడు గోవర్ధన్‌పై చేసిన ఫిర్యాదుపై సోమవారం మండల కేంద్రంలోని ట్రిబ్యునల్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రిబ్యునల్ సభ్యుడు, న్యాయవాది ముత్యాల సత్తిరెడ్డి, సురేంద్రశర్మ ఉన్నారు.

'డబుల్' ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు సోమవారం గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ జయమ్మ సమక్షంలో లాటరీ తీసి లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించారు. కాగా ఎవరికి తెలియకుండా మరో 5 గురినికి ఎందుకు ఎంపిక చేశారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్ డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్‌లలో ఎటువంటి వసతులను కల్పించకుండానే లాటరీ తీయడం ఏంటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఎంపీటీసీ యాస కవిత, ఇంద్రారెడ్డి, ఉప సర్పంచ్ నవ్య, చందర్ గౌడ్, బొబ్బల అంజిరెడ్డి పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

మోత్కూరు : ఈ నెల 12న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో మోత్కూరు మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎం.డి.జబాబ ప్రథమ, సౌమ్య ద్వితీయ బహుమతులకు ఎంపిక కాగా సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్, మాజీ ఉపాధ్యక్షుడు కూరెళ్ల నర్సింహ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మరియన్న, ప్రిన్సిపల్ విజయరాణి, సతీష్, అనిల్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి

చౌటుప్పల్ : తనను గెలిపిస్తే ఉపాధ్యాయరంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలో తుప్రాన్‌పేట హైస్కూల్, ఎస్సీ బాలికల గురుకులం, చౌటుప్పల్ హైస్కూల్‌లలో సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో దామోదర్, యాదయ్య, వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, త్రివేణిప్రసాద్ ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం టీఎస్ యూటీఎఫ్ అభ్యర్థి పాపన్న మాణిక్ రెడ్డి సోమవారం మండలంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్, యాదయ్య, ముత్యాలు, వెంకటరెడ్డి, పీ.శేఖర్, కోటేశ్వర్, మోహన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

● ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఫక్కీర్‌గూడ, మైలారం కింది తండాలలో గల ప్రాథమిక పాఠశాలల్లో మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డితో కలసి సోమవారం ప్రారంభించారు. అనంతరం వైద్య విద్యార్థిని ప్రీతి నాయక్ మృతికి సంతాపంగా మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఈఓ నారాయణ రెడ్డి, మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ పద్మసుందరీ, ఎంఈఓ కృష్ణ, సర్పంచ్‌లు మేడబోయిన గణేష్, సరియా, ఎంపీటీసీ బోయిని లతా నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, ప్రధానోపాధ్యాయులు జంగిటి గోవర్ధన్, శివ నారాయణ, పోలగాని వెంకటేశ్ గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్లు మల్లెబోయిన కొండల్, రమావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి

మోటకొండూర్: అన్నిరంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో మన ఊరు -మన బడిలో కార్యక్రమంలో భాగంగా రూ.12.60 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, గ్రామసర్పంచ్ రాజు, మండల ప్రత్యేక అధికారి


బొమ్మలరామారం : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ సునీతా మహేందర్ రెడ్డి , చిత్రంలో జెడ్పీ చైర్మన్

పరిమళాదేవి, ఎంఈఓ కృష్ణ, ఎంపీడీఓ వీరస్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, పాఠశాల హెచ్‌ఎం మంజుల తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయం

తుర్కపల్లి: ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మన ఊరు-మన బడిలో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, సంగ్యాతండాలోని పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మన ఊరు-మన బడి కార్యక్రమంతో నిధులు మంజూరు చేసి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జడ్పీటీసీ బీకునాయక్, సర్పంచ్‌లు వనితశ్రీనివాస్, ఇమ్మడి మల్లప్ప, ఎంపీటీసీ సభ్యులు వనజహన్మంత్‌రెడ్డి, ప్రతిభారాజేశ్‌నాయక్, పాఠశాల చైర్మెన్ లక్ష్మీజహంగీర్, మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మోటకొండూర్ : అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీత

అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

తుర్కపల్లి: మండలంలోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి రూ.10 కోట్ల 70 లక్షల నిధులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముల్కలపల్లి నుంచి గొల్లగూడెం వయా దేవోజీనాయక్‌తండా, గంగారాంతండా మీదుగా రోడ్డుకు రూ. 3 కోట్ల 60 లక్షల, మల్కాపూర్ నుంచి చిన్నలక్ష్మాపూర్ వయా పాటిమట్రి తండా వరకు రూ.2 కోట్ల 88 లక్షలు, వేల్పుపల్లి నుంచి జంగారెడ్డి గూడ తండా వరకు రూ. కోటీ 60 లక్షలు, కోనాపూర్ నుంచి దయ్యబండ తండా వరకు రూ. 2 కోట్ల 50 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సమావేశంలో జెడ్పీ వైస్ చైర్మెన్ బీకునాయక్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, ఎంపీటీసీలు నవీన్ కుమార్, కరుణాకర్, సంతోషా, ప్రతిభారాజేశ్ నాయక్, కనకలక్ష్మీ, రాజయ్య,సర్పంచ్‌లు సత్యనారాయణ, రాజయ్య, యాకుబ్, రహెమత్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పీపల్‌పహాడ్ గ్రామం వరకు చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులతో పాటు మండల పరిధిలోని ఎల్లంబావి, కొయ్యలగూడెం, డి.నాగారం, పీపల్‌పహాడ్, అల్లాపురం, ఎనగంతడి తండాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు.

దేశానికే ఆదర్శంగా సంక్షేమ పథకాలు

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలానికి చెందిన పలువురి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. మార్చి మొదటి వారంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పాల్గొనే బహిరంగ సభ కోసం చదును చేస్తున్న స్థానిక ఆర్టీసీ బస్‌స్టేషన్ స్థలాన్ని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పరిశీలించారు. తంగడపల్లి రోడ్డులో ఇటీవల అసంపూర్తిగా మిగిలిన సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి,


రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి,బీఆర్ఎస్ మున్సిపల్, మండల అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, గిర్కటి నిరంజన్‌కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, కొయ్యడ సైదులుగౌడ్, ఎండి.బాబాషరీఫ్, ఆలె నాగరాజు, కామిశెట్టి శైలజ, సందగళ్ల విజయ, సర్పంచ్‌లు గుర్రం కొండయ్య, కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి, చీరిక రాణిరంగారెడ్డి, కొలను శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ నాయక్, రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, పర్వతాలు, సుర్కంటి నవీన్‌రెడ్డి, కృష్ణ, మాధవరెడ్డి, యాదగిరి, శ్రీనివాస్, ఇబ్రహీం, పన్నాల ప్రతాప్‌రెడ్డి, కె.కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, అభినందన్‌రెడ్డి, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, రాంరెడ్డి, సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

చౌటుప్పల్ : మండల పరిధిలోని దేవలమ్మ నాగారం గ్రామంలో వివాహిత సోమవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎస్.కె సమీనా (32) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుంది. మృతురాలి భర్త బాబర్ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మృతురాలికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నాడు. మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు.

బాలల హక్కులకు భంగం కలిగించొద్దు

రామన్నపేట : బాలల హక్కులకు భంగం కలిగించొద్దని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పీడీ బి.నాగిరెడ్డి అన్నారు. సోమవారం కక్కిరేణి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్నేహిత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టాలని, ఆపద సమయంలో డయల్ 100ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు మహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ పలుసం భిక్షం, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, పి.మంజుల, మంజుల, ప్రధానోపాధ్యాయుడు రాజగోపాల్ పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

తుర్కపల్లి: బాలల హక్కులపై తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్ అన్నారు. సోమవారం మండలంలోని ములకలపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన స్నేహిత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ప్రధానోపాధ్యాయురాలు దేవేంద్ర, వార్డు సభ్యురాలు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి నరసింహ, అంగన్‌వాడీ టీచర్లు తునికి సులోచన, భాగ్య, పలుగుల సరిత , ఏఈఓ జెస్సీ, మంగ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, సైదులు, అంగన్‌వాడీ టీచర్‌లు మంజుల, రమాదేవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట : మాట్లాడుతున్న ఏపీడీ నాగిరెడ్డి

గుండాల : మండలంలోని రామారం, అనంతారం గ్రామాల్లో ని ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం స్నేహిత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆత్మ రక్షణ, కిడ్నాప్, లైంగిక మోసాలపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై పిల్లలకు వివరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు బబ్బూరి గాయత్రి, తుమ్మ డెన్నిస్‌రెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

వలిగొండ : బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని బాలల హక్కుల పరిరక్షణ అధికారిని స్రవంతి అన్నారు. మండలంలోని అరూర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సర్పంచ్ చిట్టెడి జయమ్మ అధ్యక్షతన నిర్వహించిన స్నేహిత రెండో విడత అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, ఎంపీటీసీ పసల జ్యోతి విజయానంద్, ఏఈఓ ప్రసన్న, బాలల పరిరక్షణ అధికారులు చైతన్య, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : ఎంపీపీ

తుర్కపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత కార్యాలయంలో ఏర్పాటు చేసిన మం డల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని.. లీకేజీలు పట్టించుకోవడం లేదని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. వాసాలమర్రి ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్ మాట్లాడుతూ వాసాలమర్రి శివారులో నిర్వహిస్తున్న వెంచర్‌లో చెరువులకు నీళ్ళు అందించే కట్టు కాలువను తొలగించారని దానిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించడం లేదని పీఆర్ఏఈ ఎందుకు పట్టించుకోవడం లేదని ఎంపీటీసీలు వంకరి లావణ్య, మోహన్‌బాబునాయక్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, సర్పంచ్‌లు సురేశ్ నాయక్, నాంసాని సత్యనారాయణ, మల్లప్ప, వంకరి లావణ్య, ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, శ్రీనివాస్‌యాదవ్, నవీన్‌కుమార్, కనకలక్ష్మీ, ప్రతిభారాజేశ్‌నాయక్, కోమటిరెడ్డి సంతోషా, ఎంపీడీఓ ఉమాదేవి, తహసీల్దార్ భద్రయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ భూక్య సుశీల

ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

భువనగిరి : వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని విద్యా సంస్థల బంద్ చేయించి ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక వినాయక చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆ సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ ప్రీతిని ర్యాగింగ్ చేసి వేధించిన సైఫ్‌ను వెంటనే ఉరితీయాలన్నారు. ప్రభుత్వం ప్రీతి పేరుతో కొత్త చట్టాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, యువకుల, బంజార యువకులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని స్టాన్‌ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాలలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఉపాధ్యక్షుడు నాగరాజు, పట్టణ అధ్యక్షుడు ఈర్ల నాగరాజు, జ్యోతి, మౌనిక, గౌతమి, శ్రవణ్, కార్తీక్, సాయి పాల్గొన్నారు.

సైఫ్‌ను వెంటనే ఉరి తీయాలి : బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు

భువనగిరి : సైఫ్‌ను వెంటనే ఉరితీయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. వైద్య విద్యార్థి ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రీతి కేసు విషయంలో ప్రభుత్వం వైఖరికి నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకు ముందు ప్రీతి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, సూదగాని హరిశంకర్‌గౌడ్, పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందా మహేందర్‌గుప్తా, నీలం రమేష్, ఉపేందర్, కవితానర్సింహచారి, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, సు మ వెంకటేష్, ఎంచెద్దుల బలరాం, శివశంకర్, పట్నం కపిల్, లావణ్య, నరేష్ నాయక్ ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): వైద్య విద్యార్థిని ప్రీతినాయక్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బంద్ చేయించారు. అనంతరం ప్రీతి నాయక్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గజరాజు కాశీనాథ్, రాగటి మత్సగిరి, నరేష్, పంజాల వివేకానంద, వినయ్, మహేష్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్: వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి బేజాడ కుమార్ అన్నారు. సోమవారం పీవైఎల్, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.


భువనగిరి : రాస్తారోకో చేస్తున్న లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు, విద్యార్థులు


మోత్కూరు : ప్రీతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు


చౌటుప్పల్ : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న గిరిజన, దళిత సంఘాల నాయకులు

సంస్థాన్ నారాయణపురం: డాక్టర్ ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనవత్ జలందర్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

బొమ్మలరామారం : వైద్య విద్యార్థిని ప్రీతినాయక్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీహరి నాయక్, ఈశ్వర్, రాజేష్ పైలెట్, నందరాజ్ గౌడ్ పాల్గొన్నారు.

మోత్కూరు : వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీకాంతా చారి చౌరస్తా వద్ద సోమవారం ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు గుండగోని రామచంద్రు గౌడ్, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, వెంకన్న గౌడ్, నిమ్మల శ్రీనివాస్, అంజయ్య, మైసయ్య, యాదయ్య, యాదయ్య ప్రవీణ్, యాదగిరి, రాజయ్య, తొట్ల యాదగిరి, రవి, నర్సయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

బంజారా సేవా సమితి ఆధ్వర్యంలో ..

చౌటుప్పల్ : మెడికో విద్యార్థిని డాక్టర్ ప్రీతి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ బంజారా సేవా సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జాతీయ రహదారిపై కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. బస్టాండు వద్ద ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సమితి మండల అధ్యక్షుడు గుగులోతు శంకర్‌నాయక్, ప్రధానకార్యదర్శి స్వామినాయక్, ప్రతినిధులు కరంటోతు భిక్షపతినాయక్, సీతారాంనాయక్, భాను, తులసి, నాన్కు, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతల సాయిలు, నర్సింహ, దేవేందర్, శ్రీనివాస్, లింగస్వామి పాల్గొన్నారు.

రాజాపేట : వైద్య విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహాన్ నాయక్, నాయకులు విఠల్ నాయక్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మన్య, రంగ్యా, వవీందర్ చౌహాన్, రమేష్, గణ్య, నర్సింహ, వెంకటేష్, ఆంజనేయులు, సీతారామ్ నాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఉచిత వైద్యశిబిరాలు

చౌటుప్పల్ : మండల పరిధిలోని కాట్రేవు, చింతలగూడెం, దామెర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల్లో సోమవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బచ్చా రామకృష్ణ, ఆవుల రేణుక, నారెడ్డి అండాలు, వైద్యుడు శశిధర్, యాదయ్య, ఉపేంద్ర, జయశీల, లక్ష్మి, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, వంశీకృష్ణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మోత్కూరు: మండలంలోని సదర్శాపురం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకుడు తీగల శ్యాం సోమవారం ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు.

పాస్‌బుక్‌లు ఇప్పించాలని..

సంస్థాన్ నారాయణపురం: రాచకొండ రెవెన్యూ పరిధిలోని అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న వారికి డిజిటల్ పాస్ బుక్‌లు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో సోమవారం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అదే విధంగా వెంచర్‌లలో కేటాయించిన 10శాతం స్థలాన్ని కబ్జాకు గురైంతుందని అలాంటి స్థలాలను అక్రమార్కుల నుంచి కాపాడాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ, అక్బర్‌అలీ, సతీష్, రవిందర్, అంజయ్య, యాదయ్య, అడవయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లిలోని సర్వేనంబర్ 276లోని ప్రభుత్వ భూములను నిరుపేదలకు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాశపాక దయాకర్, అఖిల భారత యువజన సమాఖ జిల్లా కమిటీ సభ్యుడు కోరే సాయికుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు.

దీక్షను జయప్రదం చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరు రైల్వే అండర్‌పాస్‌ను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న బీఆర్ఎస్, బీజేపీల తీరును నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టనున్న ఒకరోజు ఉపవాస దీక్షను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో చౌడబోయిన కనకయ్య, పరుశురాములు, రాజు, రవి, సరళ తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్ఐ, పీఎఫ్‌పై అవగాహన

భువనగిరిటౌన్ : మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్‌పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోస్‌మెంట్ అధికారి, పీఎఫ్ జిల్లా నోడల్ అధికారి మహ్మద్ యాకుబ్ జమీల్, మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, సూర్యప్రకాశ్ ఉన్నారు.

గట్టగళ్ల ఎల్లయ్యకు నివాళి

రాజాపేట : మండలంలోని పాముకుంట గ్రామంలో సీపీఐ సీనియర్ నాయకుడు గట్టగళ్ల ఎల్లయ్య వర్ధంతిని సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య స్థూపం వద్ద జెండా ఎగురవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి చిగుళ్ల లింగం, ఐలయ్య, లక్ష్మీపతి, నర్సింహ, బాబూరావు పాల్గొన్నారు.

విముక్త శర్మ మృతికి సంతాపం

యాదగిరిగుట్ట రూరల్: మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్ బీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ విముక్త శర్మ మృతికి సంతాపం తెలుపుతూ మండలంలోని వంగపల్లి గ్రామంలోని స్వామి వివేకానంద ఫార్మసీ కళాశాలలో ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ హేమామాలిని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కుల మెమో ఇవ్వలేదని ప్రిన్సిపల్‌ను హత్య చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఉదయ్‌కుమార్ రెడ్డి, ఏఓ వేణుగోపాల్ రెడ్డి, గిరి, సరిత, విజయ్, మధు, విద్య తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ ఆలయంలో 'కంచర్ల' పూజలు

మోత్కూరు : కరీంనగర్‌లోని వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని సోమవారం రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, పద్మ దంపతులు దర్శించుకున్నారు. వారితో పాటు ఆయిల్ ఫెడ్ మేనేజర్ తిరుమలేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనకు విరాళం

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన ఏనుగు నారాయణరెడ్డి సోమవారం రూ. 20వేల విరాళాన్ని సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, నాయకులు బీసు చందర్ గౌడ్, యాస లక్ష్మారెడ్డి, యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, పానగాని జహంగీర్ గౌడ్ పాల్గొన్నారు.

కానుగంటి శ్రీశైలానికి స్వామి వివేకానంద అవార్డు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన కానుగంటి శ్రీశైలానికి జేపీఎస్ ఫౌండేషన్ అందజేసే స్వామి వివేకానంద అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం హైదబాద్‌లోని రవీంద్రభారతిలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ సముద్రాల వేణుగోపాలచారి, సివిల్ జడ్జీ మధుసూదన్ హీరో కిరణ్, ఏసీపీ రాజ్‌తేజ చేతుల మీదుగా శ్రీశైలం అవార్డు అందుకున్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: మార్చి 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న అంగన్‌వాడీ సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, సావిత్రి పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలు ప్రారంభం

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఎంపీపీ నరాల నిర్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ ప్రతిఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సర్పంచ్ కల్పనశ్రీనివాస్‌చారి, ఎంపీటీసీ లలిత, వైద్యాధికారి యామిని, శృతి, కాంచన, సురేష్ కుమార్, సాయిప్రసన్న, శ్రీవాణి ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొక్క అమృతమ్మ ధర్మారెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం బాల్‌రెడ్డి, దేవమ్మ, వైద్యులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని నేలపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం సర్పంచ్ చౌట వేణుగోపాల్, ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సెక్రటరీ బ్రాహ్మణి, ఉపసర్పంచ్ రంగం అంబాలు పాల్గొన్నారు .

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి : దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కోల్పుల అమరేందర్ అన్నారు. మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం కోసం పట్టణానికి చెందిన బచ్చు సత్యనారాయణ జ్ఞాపకార్థం అతడి కుమారుడు సోమశేఖర్ అందజేసిన రూ. 15వ వేలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగయ్య, ఉపాధ్యాయులు ప్రభాకర్, వేణు ఉన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలో సమ్మద్ చౌరస్తా నుంచి జంఖానగూడెం చౌరస్తా వరకు జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణకమిటీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, అహ్మద్, అమీరోద్దీన్, జలీల్, హరికిషన్ పాల్గొన్నారు.

యాదాద్రికొండపై ప్రైవేటు ఫ్లెక్సీలు



రూట్‌మ్యాప్ బోర్డుపై ఏర్పాటు చేసిన ప్రైవేటు ఫ్లెక్సీ

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ ఆవరణలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న వేళ ప్రైవేటు ప్రకటన పోస్టర్లు, ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. శ్రీస్వామి వారి ఆలయ పరిసరాల్లో భక్తులు తిరిగేందుకు ఏర్పాటు చేసిన రూట్ మ్యాప్ బోర్డులపై ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన విల్లాలు, ఇళ్ల నిర్మాణాలు, కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన ప్రకటనల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. క్షేత్ర సన్నిధిలో ఆధ్యాత్మిక ప్రకటనలు ఉండాలే కానీ రియల్ ఎస్టేట్ ప్రకటనలు ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆలయ ఆవరణలో, రింగ్‌రోడ్డులో ఎలాంటి ఫ్లెక్సీలు, ప్రకటనలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేసిన జరిమానాలు విధిస్తామని చెబుతున్న అధికారులు కొండపైన ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలకు ఎంత జరిమానా విధిస్తారని చర్చించుకుంటున్నారు.